# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శుక్రవారం ఫిబ్రవరి 23 2024 పేజీలు : 8







## వేమిరెడ్డితో మాజీ మంత్రి నారాయణ బేటీ

- త్వరలో టీడీపీలోకి వీపీఆర్.తేదీ ప్రకటన తరువాయి
- వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి టీడీపీ అగ్ర నేతలు
- టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కోలాహలంగా మారిన వీపీఆర్ నివాసం

2






## 'ప్రైవేటు' దోపిడీ

2

గూడూరు

పట్టణం లో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతున్నది. వ్యాపార ధోరణితో యాజమాన్యాలు వ్యవహరిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందనిద్రాక్షగా మారుతున్నది. ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తున్నది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులను వసూళ్లు చేస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చకుంటున్నారు. పాఠశాల, కళాశాలల్లో ఫీజులకుతోడు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, బస్సు ఫీజులంటూ వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంటే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారు.

గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

ఫీజులు కట్టలేక ... మానసికంగా కుంగిపోతున్న తల్లిదండ్రులు

- షాపులుగా మారిన ప్రైవేట్ పాఠశాలలు..
- బడుల్లోనే యూనిఫాం, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు
- వ్యాపార సముదాయాలను మరిపిస్తున్న స్కూళ్లు
- గూడూరు లో వందకు పైగా పాఠశాలలు
- అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల జాడేది
- పుస్తకాలు, యూనిఫాంల పేరుతో వేలకు వేలు గుంజుడు
- అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న వైనం
- అడ్డగోలుగా ఫీజుల వసూలు
- పాఠశాలలోనే యూనిఫామ్‌లు, పుస్తకాల విక్రయం
- విద్యా హక్కు చట్టానికి తూట్లు
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు
- నిద్ర వ్యవస్థలో ఉన్నత విద్య శాఖ అధికారులు






## సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం

- తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్
- సమయం లేదు మిత్రమా సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది
- ప్రజలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
- 40కుటుంబాల వారిని కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజలకు ఏమాత్రం ఉప యోగపడని, రాజ్యాంగ విరుద్ధ పాలన సాగిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామనిరాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి జర గాలంటే ప్రస్తుత సైకో ప్రభుత్వం పోయి టీడీపీ ప్రభుత్వం రావాలని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దిగువ స్థాయికి తీసుకొచ్చిన సైకో జగన్ పాలనను తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గూడూరు రూరల్ మండలం సంతదాసుపల్లి పంచాయతీ చెంబడిపాలెం గ్రామం లో ""బాబుష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ' నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ -జనసేన సంయుక్త కూటమితో సైకో పాలనకు కాలం చెల్లనున్నదని జోస్యం చెప్పారు. మహిళలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

2

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

ప్రజాప్రశ్న శుక్రవారం 21 ఫిబ్రవరి 2024



# వేమిరెడ్డితో మాజీ మంత్రి నారాయణ బేటీ

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి.రాజ్యసభ సభ్యత్వానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు.. మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ అగ్రనేతలతో వెళ్లి మర్యాదపూర్వకంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి వేమిరెడ్డి స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో డాక్టర్ నారాయణతో పాటు టీడీపీ అగ్రనేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తెలుగుదేశంపార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ముఖ్య నేతలందరూ పార్టీకి వీడేందుకు ప్రధాన కారణం...జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనేనని తెలిపారు. ఈ రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతోందని విమర్శించారు. ఎవరు కూడా డబ్బుల కోసం రాజకీయాల్లోకి రారని...గౌరవం కోసం వస్తారని...అలాంటి గౌరవం లేని దగ్గర ఎందుకు ఉండడం అన్న ఉద్దేశంతోనే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బయటకు వచ్చేశారన్నారు. తమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు...ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నేతలందరం వేమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి టీడీపీలో చేరాలని ఆహ్వానించడం జరిగిందన్నారు. అందుకు వేమిరెడ్డి పాజిటివ్ గానే ఉన్నారని... త్వరలోనే తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీలో వారికి గౌరవం ఉండేలా చూస్తామని... అందరి సహకారం అందిస్తామని చెప్పారు. టీడీపీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు కదలుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తాళ్లపాక రమేష్, టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్, సూళ్లూరుపేట ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం, కోవూరు ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, మాలేపాటి సుబ్బానాయుడులతో పాటు ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి పార్టీని వీడినా నష్టం లేదు

▶▶ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు



**కావలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలమైన పునాది కలిగిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి బి.బి. ప్రభాకర్‌రెడ్డి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసారు. ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి టిటిడి బోర్డు డ్కెరక్టర్ పదవికి రాజీనామా చేయడం జరిగింది. కావలి నియోజకవర్గ పరిధిలోని అల్లూరు నగర పంచాయితీకేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీని వీడినంత మాత్రానా నష్టం ఏమి లేదని కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గతంలో కంటే పార్టీ పటిష్టంగా ఉందని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షులు దండా కృష్ణారెడ్డి, రూరల మండల అధ్యక్షులు బీద రమేష్ యాదవ్, ఎంపిపి శశిరేక, పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీ..

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యం పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది. వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి గుంజుతుంది. దీంతో విద్యార్థులతల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోని ప్రై వేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. గూడూరు పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. అందులో కొన్ని పాఠశాలలు రేకుల షెడ్లులోనే కొనసాగుతున్నాయి. అధికశాతం ప్రైవేట్ పాఠశాలలకు ఆటస్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు. విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు రేకులషెడ్లలోనే నడుస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు, యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూలేని విదంగా దోపిడీ చేస్తున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగ తులను బట్టి రూ.3వేల నుంచి రూ.4వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రైవే ట్ పాఠశాల్లోని విద్యార్థులకు కూడా తక్కువ ధరలకు ప్రభుత్వం పుస్తకాలు అందజేస్తుంది. ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి ప్రభుత్వం ప్ర కటించిన ధరల ప్రకారం పుస్తకాలకు వ సూలు చేయడం లేదు. విద్యార్థుల లెక్క ప్ర కారం చలానా కడితే విద్యా శాఖ పుస్త కా లను అందజేస్తుంది. ప్రభుత్వం అతి త క్కువ ధరలకు పుస్తకాలను సరఫరా చే స్తుండగా ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలువురు తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెప్పడంతో తల్లితండ్రులు అందుకు ఇష్టపడలేదని తెలిసింది. తమ పిల్లలకు చదువులు చెప్పకుండా ఇబ్బందులు పెడతారనే ఉద్దేశంతో ఫిర్యాదులు ఇవ్వడం లేదు.

### ఫీజులు ఎక్కువ..వసతులు తక్కువ...

ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేచించిన ఫీజుల కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చోబెట్టి బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులుంటే మరుగుదొడ్లు, మూత్రశాలలు తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

### ఆర్థిక భారంతో సతమతం

పాఠశాలలు ప్రారంభమైన నాటినుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టుమని పది రోజులు కాకముందే పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నుంచి స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసికవేదనకు గురవుతున్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యాయులు టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.

### ఫీజుల మోత..

కరోనా మహమ్మారి పుణ్యమా అని గత రెండేళ్లుగా ప్రజలంతా ఇళ్లకే పరిమితమై పనులు లేక ఆర్థికంగా నష్టపోయారు. అంతేకాకుండ పాఠశాలలు సైతం మూతపడడంతో విద్యార్థులు కాస్తో... కూస్తో చదువుకున్న చదువు సైతం మరిచిపోయారు. ఈక్రమంలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తే కాస్త విద్య మెరుగుపడుతుందనే ఆశతో పంపిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడకపోవడం యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నియంత్రించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం





**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సైకో ప్రభు త్వంతో అన్ని ఇబ్బందులేనని రాబోవు ఎన్నికల్లో సైకిల్ హవా కొనసా గడం తథ్యమని సమయం లేదు మిత్రమా.యుద్ధానికి సిద్ధమా. వచ్చే రెండు నెలలు కష్టపడి తెలుగు దేశం పార్టీ నిగెలిపించాలని సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టే సమయం ఆసన్నం అయిందని సైకో సీఎం జగన్మోహన్ రెడ్డిని వైకాపా అరాచపాలనను తరిమి కొడదామని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్వచ్ఛందంగా పార్టీలోకి అనేకమంది వస్తున్నారని అందరం కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కలిసి పనిచేస్తామని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు.బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు రూరల్ మండలం సంతదాసుపల్లి పంచాయతీ చెంబడిపాలెం గ్రామం నందు స్థానిక నాయకులు ఇనుకుర్తి మల్లికార్జున్ నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా గ్రామస్థులతో కలసి గ్రామం నందు ప్రజలను కలసి రాష్ట్ర ప్రభుత్వ ఆరాచక పాలన గురించి మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రజలకు తెలియజేశారు.బాబు గారి సూపర్ 6 పథకాలు గురించి వివరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి నుండి 40కుటుంబాల వారిని పార్టీ లోకి ఆహ్వానించామని తెలిపారు.మనుబోలు అశోక్, పురిని సుధాకర్, మనుబోలు వీరాస్వామి, నారాయణ, రమణయ్య, రాజరం తదితరులు పార్టీ లో చేరారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో చెంబడిపాలెం గ్రామంలో సుమారుగా 3కోట్ల 17లక్ష ల 91 వేల అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు.మెయిన్ రోడ్డు నుండి గ్రామంలోకి 47 లక్షల విలువగలిగిన రోడ్డును వేశమన్నారు.గ్రామంలో సుమారుగా 68లక్ష ల 35 వేల రూపాయలతో సిమెంట్ రోడ్డులు తెలుగుదేశం హయాంలో వేశమన్నారు.ఇప్పటి వరకు మీ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాల పైగా అవుతుంది , మీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా , గతంలో చంద్రబాబు నాయుడు గ హయంలో మేము చేసిన అభివృద్ధి ఉంది తప్ప ఇంకేమి లేదు.ఇక్కడే కాదు రాష్ట్రం మొత్తం మీ ప్రభుత్వం పని అయిపోయింది అందరూసంసిద్ధంగా ఉన్నారు అని మిమల్ని మీ అవినీతి పాలననుఇంటికి పంపడానికి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,బిల్లి చెంచురామయ్య,అమరేంద్ర,గోపాల్ నాయుడు,మహాజన సైన్యం అద్యక్షులు చేవూరు సురేంద్ర ,యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 21 ఫిబ్రవరి 2024

# వణికిస్తున్న విషజ్వరాలు

- రోజురోజుకూ వణికి పోతున్న ప్రజలు
- కొన్ని ప్రాంతాల్లో ఇంటిల్లిపాదీ బాధితులే..
- కిటకిట లాడుతున్న ఆసుపత్రులు.

దగ్గు లేదా తలనొప్పి మొదలై జ్వరంగా మార్పు

- అది తీవ్రమై నొప్పులు..మంచంలోనే రోగులు
- జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలో కి జ్వరం వచ్చింది. ప్రజలను విష జ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. టైఫాయిడ్ జ్వరం తో కూడబలుక్కున్నట్టు ముప్పేట దాడి చేస్తున్నాయి . గూడూరు పట్టణంలోని లోని పల్లెల్లో.. దగ్గు, జలుబు, జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోంది. జ్వరాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. చలి, దగ్గు, ఒళ్లు నొప్పులు, కళ్లు మండడం లాంటి లక్షణాలతో వణికి పోతున్నారు.చాలా ఏరియాల్లో ఇంటిల్లిపాది బాధితులుగా ఉన్నారు. వ్యాధులతో ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిన వారు అధిక బిల్లులు చెల్లించలేక విలవిలలాడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక సతమతమవుతున్నారు. ఆస్పత్రులకు వెళ్లలేని వారు సొంతంగా మాత్రలు వేసుకుని కాలం గడుపుతున్నారు. కొందరు బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు అధికంగా వ్యాధులకు గురవుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అంతంతగానే అందుతోంది. మరికొన్ని చోట్ల అసలు వైద్యులే ఉండడం లేదు. దీనితో రోగులు ప్రాణభయంతో పట్టణాల్లో ఉండే పెద్దపెద్ద ఆసుపత్రులు, క్లీనిక్‌లపై ఆధార పడుతున్నారు. గూడూరు పట్టణంలోని లోని ప్రతి గ్రామంలో ఇంటికి ఒకరిద్దరు జ్వరాల బారిన పడటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు పాలకులు మాత్రం పట్టించుకున్నపాపను పోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం లో పారిశు ధ్యలోపానికి ప్రభుత్వ నిర్లక్ష్యం తోడవటంతో జ్వరపీడితులు గూడూరు పట్టణంలోలో పెరిగిపోతున్నారు. జ్వరం వచ్చిదంటే చాలు అది ఒకటి రెండు రోజుల తర్వాత టైఫాయిడ్ లేక మలేరియా లేదంటే డెంగీగా రూపాంతరం చెందుతుంది. ఇకనైనా అధికారులు పాలకులు గూడూరు పట్టణంలోబ్లీచింగ్ వీధుల్లో చల్లించి వ్యాధులనుంచి నుంచి విముక్తి కలిగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తాం

- బిజెపి జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఈనెల 23 నుండి 29 వరకు బిజెపి ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టేందుకు ప్రజా పోరు యాత్రకు సిద్ధమైంది అని బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు విసుకు చెందుపోయారని, ప్రజల చూపు బిజెపి వైపు ఉంది అని, ప్రజాక్షేత్రంలో ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు బిజెపి సిద్ధమైందని, తెలిపారు. రానున్నది ఢిల్లీలో గల్లీలో బిజెపి నేనని, ప్రాంతీయ పార్టీల వల్ల ప్రజలకు ఒరిగింది. ఏమీ లేదని, బిజెపితోనే దేశ అభివృద్ధి అని, రాష్ట్ర ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, త్వరలోనే వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో వేమిరెడ్డితో టీడీపీ అగ్ర నేతల భేటీ



- వేమిరెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన నేతలు.

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** తాజాగా వైసిపి కి రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో జిల్లా టీడీపి అగ్రనేతలు మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగురు నారాయణ లు, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపి నియోజకవర్గ ఇన్చార్జి లు మాగుంట లే అవుట్ లోని వీపీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ను శాలువా, బొకే తో సత్కరించి, వేమిరెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన వీపీఆర్ చేరిక తేదీను వెల్లడిస్తామని తెలిపారు. టీడీపీ లో వీపీఆర్ కు తగిన గౌరవం ఉంటుందని నేతలు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారు రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేసేవారన్నారు.గత నాలుగేళ్లలో ఎలాంటి వ్యక్తిగత విమర్శలు చేయకుండా హుందా రాజకీయాలు చేశారన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడానికి మేమంతా తరలివచ్చామన్నారు. ఆయనకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం దక్కుతుందన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ, సంపాదించిన సొమ్మును ప్రజా సేవకు వినియోగిస్తారని, రాజకీయాల నుంచి ప్రతిఫలం ఆశించని వ్యక్తి వేమిరెడ్డిగారు అని అన్నారు. ఆయన్ను మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు అరాచకంగా మారారని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్య నాయకులందరం కలిసి వీపీఆర్ గారిని ఆహ్వానించామన్నారు. దీనికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు సానుకూలంగా స్పందించారన్నారు. టీడీపీలో ఆయనకు సరైన గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు వైసీపీకి రాజీనామా చేసిన తరుణంలో మేమంతా ఆయనకు మద్దతు ఇచ్చేందుకు వచ్చామన్నారు. త్వరలోనే ఆయన టీడీపీలో చేరే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు.కార్యక్రమంలో సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, కందుకూరు, కోవూరు, కావలి నియోజకవర్గాల ఇంఛార్జి లు నెలవెల సుబ్రహ్మణ్యం, కురుగొండ్ల రామకృష్ణ, పాసిం సునీల్ కుమార్, ఇంటూరి నాగేశ్వర రావు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కావ్య కృష్ణా రెడ్డి లు ,టీడీపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తాళ్లపాక రమేష్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పమ్మిడి రవికుమార్ చౌదరి, రాజా నాయుడు, నన్నే సాహెబ్, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల ఆర్థికస్వావలంభన పెంచడమే టీడీపీ లక్ష్యం

- దాతృత్వం చాటుకున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు 6వ డివిజన్‌లో చిరువ్యాపారులకు తోపుడుబండ్లు అందజేత
- డాక్టర్ నారాయణకు ధన్యవాదాలు తెలియజేసిన చిరువ్యాపారులు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నిరుపేదల ఆర్థిక స్వాలంభన మెరుగుపరిచేవిధంగా రానున్న టీడీపీ ప్రభుత్వపాలనలో ప్రణాళికలను సిద్ధం చేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్‌లో చిరువ్యాపారులకు ఆయన తోపుడుబండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గతంలో తాను ఆరవ డివిజన్‌లో పర్యటించినప్పుడు ఆయా ప్రాంతాల్లో చిరువ్యాపారులు పడుతున్న ఇబ్బందులను గమనించానని తెలిపారు. వారి జీవనోపాధి నిమిత్తం ముగ్గురు చిరువ్యాపారులకు మూడు తోపుడుబండ్లను అందజేస్తున్నట్లు చెప్పారు. దీంతో వారికి కాస్తంత ఆర్థికంగా ఉపయోగపడుతూ కుటుంబ జీవనం బాగుపడుతుందని ఆకాంక్షించారు. నిరుపేదల ఆదాయం పెరగాలని కోరారు. చంద్రబాబు నాయుడు ఆకాంక్షమేరకు నిరుపేదల ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఖచ్చితంగా రానున్న టీడీపీ ప్రభుత్వంలో నిరుపేదల జీవన విధానాలు మార్చేలా కార్యచరణ ప్రణాళికతో ఆర్థిక స్వాలంభన కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్ మొహిద్దీన్ ను ఆ పార్టీ అధినేతలు ఎంపిక చేశారు.
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కు నిస్వార్ధ సేవలందిస్తున్న మగ్దూమ్ మొహిద్దీన్ కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమించడం పట్ల మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం మగ్దూమ్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగనన్నకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాయ్ కి, నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ కి, వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ వి. ఖాదర్ బాషాకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఇంకా ఎక్కువగా కృషి చేస్తానని తెలిపారు. మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపికవడంతో వైసీపీ నాయకులు, మైనారిటీలు, స్నేహితులు, సన్నిహితులు అభినందనల జల్లులు కురిపిస్తున్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 21 ఫిబ్రవరి 2024

# మీ అభిమానం చూస్తుంటే లక్ష మెజార్టీ పక్కా



- జగన్ అరాచకంతో ఆ పార్టీలో ఇమడలేకపోతున్న నాయకులు
- విజన్ ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి దిశగా నడుస్తాం
- నెల్లూరులో అభివృద్ధి పనులు చేయలేక చతికిలపడిన వైసీపీ పాలకులు
- ప్రజాసంక్షేమం కోసమే బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలు
- 53వ డివిజన్‌లో పర్యటించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- యువనేత నవీన్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక
- టీడీపీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన నారాయణ, కోటంరెడ్డి

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఓ విజన్‌తో ముందుకెళ్లే టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నడిచే తాము మాట తప్పే వ్యక్తులం కాదని, ఖచ్చితంగా ప్రజాధరణతో రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాసుపరిపాలన అందజేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకు భరోసా ఇచ్చారు. నెల్లూరు 53వ డివిజన్ గాంధీగిరిజన కాలనీలో బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో పాటు ఆయన పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన వారికి స్థానిక టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ, బాణాసంచా కాల్చుతూ వారిని ఆహ్వానించారు. శాలువాలు, పూలమాలలతో అభిమానులు సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీగిరిజనకాలనీ యువనేత పీరిగల నవీన్ ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాల వైసీపీ, సీపీఎం పార్టీలకు చెందిన వారు నారాయణ, కోటంరెడ్డిల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి నారాయణ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని నారాయణ వారికి భరోసా ఇచ్చారు.



ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నవీన్ ఆధ్వర్యంలో అనేక మంది టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. మీ ఉత్సాహం చూస్తుంటే శ్రీనివాసులురెడ్డి చెప్పినట్లు ఖచ్చితంగా లక్ష మెజార్టీ దాటుతుందని హర్షధ్వనుల నడుమ తెలియజేశారు. గత ఐదేళ్లుగా చూసుకుంటే అభివృద్ధి అనేది శూన్యమైపోయిందన్నారు. టీడీపీ హయాంలో, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలే చూడాలని తెలిపారు. దోమలు లేని నెల్లూరు నగరాన్ని సృష్టించేందుకు రూ.550 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టి దాదాపు 90 శాతం మేర పనులు పూర్తి చేశామని తెలిపారు. కేవలం మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయడంలో వైసీపీ పాలకులు నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి ఆరు నెలల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను పూర్తి చేసి దోమలు లేని నెల్లూరును సృష్టిస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఎవరి మీద కేసులు పెట్టాలా అని ఆలోచించడమే తప్పా డెవలప్‌మెంట్ మీద ఆలోచనే లేకుండాపోయిందని ఎద్దేవా చేశారు. ఎంతో ఖర్చుపెట్టి పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేసిన రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీలో ఇమడలేక బయటకు వచ్చారంటే అక్కడ పరిస్థితి, పాలకుడి స్థితి ఏ విధంగా ఉందో ప్రజలకు ఇట్టే అర్థమైపోతుందన్నారు. పార్టీలో గౌరవం కోరుకోవడం తప్పా అని ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా చంద్రబాబునాయుడు ఆలోచన ఉంటుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు రావాల్సి ఉందని తెలిపారు. అనంతపురంలో కియామోటార్స్ రావడంతో పరోక్షంగా పది వేల కుటుంబాలతో పాటు ప్రభుత్వానికి సైతం ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రానికి ఆదాయం లేకుండా అప్పులు తెస్తున్నారని మండిపడ్డారు. దీంతో ప్రజలపై భారం మోపేలా కరెంట్‌బిల్లులు, ఇంటిపన్నులు పెంచారని ఎద్దేవాచేశారు. అయితే విజన్‌తో ఆలోచించే చంద్రబాబు రాష్ట్రంలో ఆదాయాన్ని పెంచి ప్రజలకు పెంచుతారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మ ఒడి కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే ఆ పిల్లలందరికీ 15 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా ఇస్తామన్నారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందజేస్తామని చెప్పారు. కియామోటార్స్ ఆంధ్ర రాష్ట్రానికి రావడానికి చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. రానున్న టీడీపీ ప్రభుత్వపాలనలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అన్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. యువనాయకుడు నవీన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేశారని మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డికి పరిపాలన విధానంలో అనుభవం లేకపోవడంతో రాష్ట్రం అదోగతిపాలైందని ఆగ్రహించారు. నెల్లూరులో తాను పర్యటిస్తున్న ప్రతి డివిజన్‌పై అవగాహన చేసుకుంటున్నానని టీడీపీ ప్రభుత్వం రాగానే సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, తాను మాట తప్పే వ్యక్తిని కాదని నారాయణ తెలియజేశారు. ప్రజలంతా రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.







## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

- అనం విజయ్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరుడు జయరామిరెడ్డి వైసీపీకి రాజీనామా
- వీపీఆర్ కు మద్దతుగా కోటంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటన
- మార్చి 2న సభ ఏర్పాటు... టిడిపిలో చేరిక

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కోడూరుపాడు గ్రామానికి చెందిన కీలక నేత గంగి జయరామిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయ్ కుమార్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా జయరామ్ రెడ్డి ఉన్నారు. కొత్త కాలువ సమీపంలోని అశోక్ నగర్ లో నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తన రాజకీయాల్లో ఉన్నానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నేతలు, కార్యకర్తలకు కనీస గుర్తింపు గౌరవం లేకుండా పోయిందన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్న లక్ష్యంతో తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మార్చి 2వ తేదీ వారి సభను ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు.

## ఎమ్మెల్సీ మేరుగను కలిసిన చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు





**గూడూరు ప్రతినిధి(ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో వైసీపీ గూడూరు నియోజక సమన్వయకర్త , ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ ను చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం సనత్ నగర్ లోని ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు.గూడూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే గా పోటీ చేయనున్న మేరుగ మురళీధర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పుష్పగు చ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.అనంతరం గూడూరు రాజకీయ అంశాల మీద ఇరువురు కాసేపు చర్చించారు.రానున్న ఎన్నికల్లో మేరుగ మురళీధర్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించి గూడూరు ఎమ్మెల్యే గా నియోజక వర్గం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భ ంగా చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబు ఆకాంక్షిం చారు.ఆయన వెంట పలువురు చేగువేరా ఫౌండేషన్ ప్రతినిధులు వున్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 21 ఫిబ్రవరి 2024

# వైసీపీ భూస్థాపితం అవడం ఖాయం : పాశిం సంధ్యారాణి



- టీడీపీ విజయానికి కృషి చేయాలి:పాశిం సంధ్యారాణి
- పసుపు జెండాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- రోజుకో మోసం.. పూటకో అబద్ధంలా వైకాపా పాలన
- మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి
- రోజుకో మోసం.. పూటకో అబద్ధంలా జగన్‌రెడ్డి పాలన

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి పిలుపునిచ్చారు. రోజుకో మోసం.. పూటకో అబద్ధంలా వైకాపా పాలన సాగుతోందని.ప్రజలకు ఏమాత్రం ఉప యోగపడని, రాజ్యాంగ విరుద్ధ పాలన సాగిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి

ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు పట్టణం నలజాలమ్మ వీధి ఏరియా నందు స్థానికులు కోడిపర్తి శ్రీధర్,పురిని దయాకర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను అందజేశారు.

మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి మాట్లాడుతున్న

వైసీపీ పాలనలో అన్ని రంగాలూ తిరోగమనంలో ఉన్నాయని ఆమె తెలిపారు.ముఖ్యమంత్రి అభివృద్ధి చేయ కపోగా, చంద్రబాబు ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను నాశ నం చేసి వికృతానందం పొందుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క అమరావతిని అభివృద్ధి చేయడం చేతగాని దద్దమ్మ ప్రభుత్వం మూడు రాజధానులను అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మద్యం, ఇసుకపై వేల కోట్లు దోచుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షనేత చంద్రబాబు గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. తొలి ఓటు వేయబోతున్న యు వత తమకు ఉజ్వల భవిష్యత్తు అందించే నాయకుడిని గుర్తించి ఎన్నుకోవాలన్నారు. యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ అరాచక ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు టీడీపీ కట్టుబడి ఉందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పులిమి శ్రీనివాసరావు,సోమిశెట్టి చెంచురామయ్య,బయ్యా మోహన్ రావు, మహిళలు గుండాల లీలావతి,గుండాల భారతి,శ్రీదేవి,కోడిపర్తి కల్పన,దాసరి శైలజ, నెలటూరు సుప్రజ,లక్ష్మి,టి. రేవతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీతి నిజాయితీగల మనిషి అని. యువతకి రైతులకి మంచి భవిష్యత్తు కావాలి అంటే అది బాబు వల్లే అవుతుందని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు. నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు,సంక్షేమం లేదు,ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు.టిడిపి మేనిఫెస్టో ద్వారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్రంలో వైసీపీ రౌడీ రాజ్యం పోయి టీడీపీ రామ రాజ్యం రావాలని ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోయాయన్నారు. అభివృద్ధిని విస్మరించిన జగన్‌రెడ్డి ప్రతిపక్షాలపైనా, మీడియా పైన ప్రశ్నించేవారిపై దాడులు చేయిస్తు న్నారని ఆమె ఆరోపించారు. సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి వైసీపీ వైఫల్యా లను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి వచ్చాక ధరల మోత మోగుతోందన్నారు. ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు.







